అంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు

	దినపత్రిక — 0—25 పైసలు ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరమునకు —	రు. 88—00	95—20
ఆరుమాసములకు —	రు. 44—00	47—60
3 మాసములకు —	రు. 22—50	24—30
1 మాసమునకు —	రు. 7—50	—

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
26—2—1975
THE ANDHRAPATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 321
పుటలు : 4
వెల : 25 పైసలు

శుభ సమయములకు చక్కని బహుమతులు
ప్రతి బంగారు, వెండి వగ పీ పాత్ర పైగల మా పేరు శ్రేష్ఠతకు పర్యాయపదములు మీకు పూచి
బాపాలాల్ & కం.
గిలు చేయువారు, రథం బజారు, మద్రాసు-3

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రిగా షేక్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం

జమ్మూ, ఫిబ్రవరి 25 : షేక్ మహ్మద్ అబ్దుల్లా నేడిక్కడ రాజభవన్‌లో జరిగిన నిరాడంబరమయిన ఉత్సవంలో జమ్మూ — కాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

మిర్జా అఫ్జల్‌బేగ్, శ్రీ దేవీదాస్‌ఠాకూర్, శ్రీ సోనామ్‌నాత్యాంగ్‌లు కేబినెట్ హోదాగల మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

గవర్నర్ శ్రీ ఎల్.కె. ఝా పరిచిత ప్రమాణాలు చేయించారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా, రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ అబ్దుల్ గనీగోని, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ సయ్యద్ హుస్సేన్, సీనియర్ పౌర, సైనిక అధికారులు హాజరయినారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందు గవర్నర్ శ్రీ ఝా మాట్లాడుతూ ప్రజల ముఖ్య మంత్రిగా దేశభక్తిగల ముఖ్యమంత్రిగా పేరుపొందిన మీర్‌ఖాసిం తనపదవికి రాజీనామా చేశారని, కొత్తమంత్రి మండలిని నియమించడం గవర్నర్‌గా తన కర్తవ్యమని అన్నారు. కాంగ్రెస్ శాసనసభాపక్షం గతరాత్రి బక్షీకి తన పూర్తి మద్దతును ప్రకటించినదని, ఆ వ్యక్తిని తాను ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నానని ఆయన అన్నారు. అప్పుడు షేక్ అబ్దుల్లా, వేదికమీదకు వెళ్ళి శ్రీ ఝాతో కరచాలనంచేసి భగవంతునిపేరిట ప్రమాణస్వీకారం చేశారు. శ్రీ అబ్దుల్లా, శ్రీ బేగ్ ఉర్దూలో ప్రమాణాలు స్వీకరించగా శ్రీ దేవీదాస్, శ్రీ సర్బ్రా ఆంగ్లంలో ప్రమాణాలు చేశారు.

గత రాత్రి జరిగిన సమావేశంలో కాంగ్రెసు శాసనసభాపక్షంవారు శ్రీ అబ్దుల్లాను బలపర్చాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ విషయాన్ని శ్రీ మీర్ ఖాసిం ఆ తరువాత గవర్నర్‌కు నివేదించారు. ఈ విధంగా షేక్ అబ్దుల్లా ఏ పార్టీకి చెందని ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో యిలా జరగడం యిదే మొదటిసారి.

అబ్దుల్లా జీవిత సంగ్రహం

శ్రీనగర్ పరిసరాలలోని సౌరా గ్రామంలో 1905 డిసెంబర్ 5వ తేదీన జన్మించిన షేక్ అబ్దుల్లా ఆలిఘర్ ముస్లిం విశ్వ విద్యాలయంలో పట్టభద్రులయారు. జమ్మూలోని

ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఉపాధ్యాయవృత్తిని స్వీకరించారు. భూ స్వామ్య నిరంకుశ పాలనలో ప్రజలు పడుతున్న బాధలుచూసి సహింపలేక ఉద్యోగానికి రాజీనామా యిచ్చి విద్యావంతులయిన యువకులను చేరదీసి ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు. సాలుకులు ఆయన కార్యకలాపాలను అనుమానించి నిషేధాలు విధించారు. కాని షేక్ ఉద్యమం ఆగలేదు. త్వరలోనే ఆయనను ప్రజలు నాయకుడిగా గుర్తించారు. ఆయనను కాశ్మీర్ సింహంగా పిలిచేవారు. 1932లో ఏర్పాటయిన ముస్లిం సమావేశానికి షేక్ మొదటి అధ్యక్షులు అయినారు. పలూ కాశ్మీర్ సాధనకు ఒక సమాఖ్యగా రూపొందించారు.

స్వాతంత్ర్యానంతరం రాష్ట్రంలో మతసామరస్యాన్ని కాపాడడానికి షేక్ చేసినకృషి చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖించబడుతుంది. 1948 మార్చిలో ఆయన జమ్మూ కాశ్మీర్ ప్రధాని అయ్యారు. 1948లో భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా ఆయన సమితికి వెళ్ళారు. 1953లో ఆయనను అరెస్టుచేసి 1958లో విడుదల చేశారు.

మళ్ళీ ఆ తరువాతఅరెస్టుచేసి కాశ్మీర్ కుట్ర కేసులో విచారించారు. 1964 ఏప్రిల్‌లో కేసు ఉపసంహరించబడింది.

ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఫోనులో షేక్ అబ్దుల్లాతో మాట్లాడారు. శ్రీ అబ్దుల్లా జమ్మూ— కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవిని చేబట్టిన కొద్ది సేపటికి శ్రీమతి ఇందిరా గాంధి ఫోనులో షేక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

జమ్మూలో బాష్పవాయువు ప్రయోగం

జమ్మూ, ఫిబ్రవరి 25: రాళ్ళు విసురుతున్న మూకలను చెదరగొట్టడానికి పోలీసులు నేడిక్కడ సిటీ చౌక్, కనకమండీ ప్రాంతాలలో బాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొంతమందిని అరెస్టు చేశారు.

ఒక బహిరంగ సభకు హాజరయినవారిలో కొందరు రాళ్ళు విసరడం ప్రారంభించడంతో గొడవ ప్రారంభమయినది.

షేక్‌అబ్దుల్లాకు ప్రజాస్వామ్య విరుద్ధమయిన వర్తనతో రాష్ట్రాధికారాన్ని అప్పగించినందుకు నిరసన ప్రకటించడానికి జనసంఘం, మరికొన్ని ప్రతిపక్షాలు కలిసి ఇక్కడొక బహిరంగసభను ఏర్పాటు చేశాయి.

సభకు హాజరయిన కొందరు రాళ్ళు విసిరినప్పుడు వారిని చెదర గొట్టడానికి పోలీసులు మొదట బాష్పవాయువు గోళాలను, తర్వాత లాఠీలను ప్రయోగించారు.

పరిస్థితి కొంచెం ఉద్రిక్తంగా వున్నా అదుపులోనే వున్నట్లు పోలీసులు చెప్పారు. నగరమంతటా ఉక్కు టోపీల పోలీసులు హడావిడి తిరుగుతున్నారు.

కాశ్మీర్‌లోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి: షేక్ అబ్దుల్లా వాగ్దానం

జమ్మూ, ఫిబ్రవరి 25 : జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రం సమగ్రత, ఐక్యత పటిష్ఠీకరణపట్ల, రాష్ట్రంలోని ప్రతిప్రాంతంలోని ప్రతి ఒక్క వర్గం ప్రజల సంక్షేమంపట్ల తన ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పనిచేయగలదని "షేక్ అబ్దుల్లా వాగ్దానం చేశారు.

కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశంలో షేక్ మాట్లాడుతూ పరస్పర అవిశ్వాస ధోరణిని అవలంబించవద్దని రాష్ట్ర ప్రజలకు తాను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రాష్ట్రంలోని మూడుప్రాంతాలు (జమ్మూ—లడక్—కాశ్మీర్) త్వరితగతిని పరిపూర్ణంగా అభివృద్ధి చెందడానికి సమానావకాశాలు కల్పించగలనని ఆయన చెప్పారు.

భారత—పాక్. సంబంధాల గురించి ప్రస్తావిస్తూ న్యూఢిల్లీలో కుదుర్చుకొన్న అవగాహన వాతావరణం ఈ సంబంధాలపై వుండగల దన్నమాటను విన్పిస్తున్నారని అయితే భారత పాకిస్తాన్‌ల మధ్య పరిపూర్ణమయిన అవగాహన, సామరస్య వాతావరణం నెలకొనాలని తాము చిత్తశుద్ధితో కాంక్షిస్తున్నట్లు భారత నాయకులు ముఖ్యంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పదే పదే చెబుతూ వస్తున్నారని షేక్ అన్నారు.

సిమ్లా ఒప్పందం ఈ పైభూమికపైనే ఆధారపడి వున్నదని ఆయన చెప్పారు. స్నేహపూర్వకమయిన ఈ జాతీయ, అంతర్జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో ప్రధానమంత్రి అనుసరించే అన్ని విధానాలకు తన పూర్తి మద్దతు వున్నదని ఆయన ప్రకటించారు.

అధ్యక్షశ్రేణికి తమ సొంత భూ భాగంలోనే పరాయివారుగా బేస్తున్న సోదరప్రజల పరిస్థితి తన మనస్సులో ఎప్పుడూ మెదులుతూనే వుంటుందని, అధ్యక్షశ్రేణికి ఆవలవున్న ప్రాంతాల సమస్యకు భారత పాకిస్తాన్ నాయకుల మధ్య చర్చల ద్వారా శాశ్వత పరిష్కారాన్ని సాధించుకోవలసివస్తున్నదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ శాసనసభాపక్షం సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బారువా, కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రభృతులు హాజరయినారు.

ఇది చరిత్రాత్మకమయిన దినమని శ్రీయుతులు బారువా, కరణ్‌సింగ్, మీర్‌ఖాసిం పేర్కొన్నారు.

కరుణానిధి అభినందనలు

మద్రాసు, ఫిబ్రవరి 25 : జమ్మూ—కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవిని చేబట్టిన షేక్ అబ్దుల్లాకు హృదయపూర్వకమయిన అభినందనలు తెలియజేస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఒక తంతి పంపారు.

కాశ్మీర్ విలీనీకరణను వెనక్కు త్రిప్పడమే: ఢిల్లీ ఒప్పందంపై జనసంఘం వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : కేంద్ర ప్రభుత్వానికి, షేక్ అబ్దుల్లాకు మధ్య కుదిరిన ఒప్పందంతో మిగతాదేశంతో జమ్మూ—కాశ్మీర్ విలీనీకరణను వెనుకకు త్రిప్పినట్లయిందని జనసంఘం నాయకులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్, శ్రీ ఎల్. కె. అద్వానీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

న్యూఢిల్లీలో పరాజయభావం ఫలితంగా ఈ ఒప్పందం ఉద్భవించినదని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

జమ్మూ—కాశ్మీర్ రాజకీయ వాతావరణంపై ఈ ఒప్పందం పరిణామాలు విపరీతమయినవిగా వుండగలవని వారు అన్నారు.

370 అధికరణ రాజ్యాంగంలో శాశ్వతంగా వుంటుందంటూ షేక్‌ను హామీ యివ్వడం ఈ ఒప్పందంలోని చాలా చెడ్డ అంశమని వారు అభిప్రాయపడ్డారు. ఈ అధికరణ తాత్కాలిక మయినదని రాజ్యాంగంలో చెప్పబడివున్నదని ఈ ఏర్పాటు (370వ అధికరణ) తాత్కాలికమయినదేనని, దానిని క్రమేపీ తుడ్చివేసే కార్యక్రమం సాగుతోందని జనసంఘ్‌లో న్రిహూ కూడా 1963 నవంబరు 27 న లోక్‌సభలో చెప్పివున్నారని వారు తెలిపారు.

షేక్‌కు పదేళ్ళ—ఇ—ఆజామ్ గా నియమించడం రాష్ట్రంలోనూ, దేశంలోనూ వేర్పాటువాద ధోరణులను ప్రోత్సహించినట్లు కాగలదని పదేళ్ళ—ఇ—ఆజామ్ అనే మాటను ఆంగ్లంలోకి అనువదించినట్లయితే ప్రధాన మంత్రి అని అర్థం కాగలదని, దానితో బయటి ప్రపంచంవారికి పరిస్థితి కొంత గందరగోళం కాగలదని వారు అన్నారు.

చరణ్‌సింగ్ వైఖరి

జమ్మూ, ఫిబ్రవరి 25: జమ్మూ—కాశ్మీర్‌ను మిగతా దేశంతో పూర్తిగా విలీనం చేయాలన్న కోర్కెకు తమ పార్టీ కట్టుబడివున్నదని భారతీయ లోక్‌దల్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

కేంద్రానికి, షేక్ అబ్దుల్లాకు మధ్య కుదిరిన ఒప్పందంపై వ్యాఖ్యానించవలసిందిగా విలేఖరులు కోరగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను తన విశ్వాసంలోనికి తీసుకోనప్పుడు ఆ ఒప్పందంపై తాను ఎలా వ్యాఖ్యానించగలనని ఆయన సమాధానమిచ్చారు. 370వ అధికరణను క్రమేపీ తొలగించివేయాలని ఆయన సూచించారు.

సి. పి. ఐ. ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : కేంద్ర ప్రభుత్వానికి, షేక్‌అబ్దుల్లాకు మధ్య కుదిరిన ఒప్పందం జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యశక్తుల పటిష్ఠీకరణకే కాకుండా జాతీయ ఐక్యతకుకూడా దోహదించగలదన్న ఆశాభావాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ వ్యక్తంచేసింది. ఒప్పందాన్ని ఇండియన్ జనసంఘ్, మరికొన్ని పార్టీలు ఆక్షేపిస్తున్న వైఖరిని సి.పి.ఐ. విమర్శించింది.

ప్రధానికి ఫరూక్ తంతి

శ్రీనగర్, ఫిబ్రవరి 25 : కేంద్ర ప్రభుత్వానికి, షేక్ అబ్దుల్లాకు మధ్య కుదిరిన ఒప్పందంపట్ల కాశ్మీర్ పరిస్థితి పరిష్కారం కాదోనని పేర్కొంటూ అవామీ కార్యాచరణసంఘం అధ్యక్షుడు మీర్వాయిజ్ ఫరూక్ విన్నవ్రాసి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఒక తంతి అంపారు.

'అమెరికా వాగ్దానాలకు విలువ పోయింది': భారత రాయబారి శ్రీ కౌల్ వ్యాఖ్య

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 25 : "అమెరికా యిచ్చిన వాగ్దానాలు గతంలో నిష్పక్షపాతమయినవిగా ఋజువయినాయి. పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై ఆంక్షను యిప్పుడు తొలగించివేయడంతో అమెరికావాగ్దానాలకు విలువ మరింతగా తగ్గిపోయింది" అని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పాటవ సిద్ధాంతం, సమ ఉజ్జీ సిద్ధాంతం, ఆయుధాల సరఫరాద్వారా వలుకుబడిని పెంచుకోవడం అనేవి భారత ఉపఖండంపట్ల అమెరికా ప్రభుత్వ విధానాలకు ప్రాతిపదికగా వున్నాయన్న సంగతిని అమెరికా తాజాప్రకటన (పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా పునరుద్ధరణ ప్రకటన) నిరూపిస్తోంది.అయితే ఈ విధానాలఉపఖండంలోను, దానిఇరుగుపొరుగున వున్న కొన్ని ప్రాంతాలలోను నిష్ఫలమయిన సంగతి అందరికీ విదితమే అని ఆయన తన కార్యాలయంలో జరిగిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

"ఆయుధాల సరఫరాపై నిషేధాన్ని విధించడంవల్ల ఉపఖండంలో ఉద్రిక్తతలు తగ్గడానికి, నూమూలు పరిస్థితి నెలకొనడానికి వీలుపడింది. కాని యిప్పుడు అమెరికా ప్రభుత్వం తన నైతికతని మీరుచ్చి కోవడం శోచనీయం. భారత్ — అమెరికా సంబంధాలు ఈ కొత్త పైభూతి విపరిణామానికి లోనుకావచ్చు. అమెరికాలో మైత్రికి భారత దేశం ప్రాముఖ్యాన్ని యిస్తోంది. కాని మైత్రి అనేది ఏకపక్షంగా కాకుండా ద్విపక్షంగా వుండాలి" అని శ్రీ కౌల్ చెప్పారు.

అమెరికా నిర్లక్ష్యం భారత ప్రభుత్వానికి ఎంతో నిరుత్సాహం కల్గించాయని ఆయన అన్నారు. అమెరికా విదేశీ వ్యవహారాలశాఖ సీనియర్ అధికారికి తాను మౌఖికంగా నిరసన తెలియజేశానని ఆయన చెప్పారు. లిఖిత పూర్వకంగా తీవ్రనిరసనను తెలియజేయగలమని కూడా ఆయన వెల్లడించారు.

"1972లో కుదిరిన సిమ్లా ఒప్పందం ప్రకారం భారత పాకిస్తాన్‌లు తమ విభేదాలను పరిష్కరించుకోగలవు. కాని గొడవ మిటంచే కొన్ని బయటదేశాలు ముఖ్యంగా కొన్ని అగ్ర రాజ్యాలుప్రత్యేకంగాఅమెరికా ఉపఖండంసమస్యల పట్ల జక్కపాత పైభూతిని అవలంబిస్తూ, ఉద్రిక్తతను, సంఘర్షణను ప్రోత్సహించింది. యిప్పుడు ఆయుధాల సరఫరాపై నిషేధాన్ని తొలగించడంతో అమెరికా వాగ్దానాల విలువ మరింతగా పడిపోయింది. ఆ వాగ్దానాలుగతంలో నిష్ఫలమయినవనిగా రుజువయినాయి" అని శ్రీ కౌల్ వివరించారు.

పాకిస్తాన్‌రాయబారి హర్షం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 25 : పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై నిషేధాన్ని తొలగించాలన్న అమెరికా నిర్ణయంపట్ల పాకిస్తాన్ రాయబారి సహబ్‌జాదాయాకూబ్‌ఖాన్ హర్షం ప్రకటించారు. అయితే ఈ నిర్ణయాన్ని ఏ మేరకు గుండెలు బాధుకోవలసిన అవసరమేమీ లేదని ఆయన వ్యాఖ్యానించారు.

రక్షణ ఆయుధాలకు మాత్రమే తమ కొనుగోళ్ళు పరిమితమయి వుంటాయని యిదికూడా చాలా నెలల తరవాత కాని ప్రారంభంకాదని ఆయన చెప్పారు. కొన్నికోట్ల డాలర్లు ఆయుధాలను తాము కొనవలసిన లేదన్నారు. తమ ఆర్థిక వనరులు పరిమితమయినవన్నారు.

సూచనలు సంబంధాలను నెలకొల్పుకొనే కృషిని భారత్, పాకిస్తాన్‌లు కొనసాగించగలవన్న నమ్మకాన్ని ఆయన ప్రకటించారు.

భారత పార్లమెంట్‌లో నేడో, రేపో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : అమెరికా నిర్ణయం పట్ల తీవ్రమయిన నిరసనను, ఆగ్రహాన్ని తెలియజేస్తూ భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ పార్లమెంటులో ఒకటి, రెండు రోజుల్లో ఒక ప్రకటన చేయగలరని భావిస్తున్నారు.

నిర్ణీత చెరుకు ధర నిర్బంధంగా చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వంచే త్వరలో చట్టం సవరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 25: రాష్ట్రంలో ప్రయివేటు యాజమాన్యంగల కర్మాగారాలు ప్రభుత్వం నిర్ణయించే ధర తప్పనిసరిగా చెల్లిస్తూ రైతులతో కుదుర్చుకునే ఒప్పందాలు ఇచ్ఛితంగా అమలు జరుపడం కోసం రాష్ట్రప్రభుత్వం చట్టబద్ధమైన ఏర్పాట్లు చేయబోతున్నది.

వ్యవసాయ మంత్రి శ్రీ జువ్వాది చొక్కారావు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. హనుమంతరావు (సి. డి.) శ్రీ వంకా సత్యన్నారాయణ (కమ్యూనిస్టు) ప్రశ్నలకు జవాబిస్తూ రాష్ట్ర చెరకు చట్టాన్ని పైమేరకు సవరించనున్నట్లు తెలియ జేశారు. ఈ సవరణ ప్రస్తుత న్యాయ వ్యవసాయ శాఖల పరిశీలనలో ఉన్నదనీ న్యాయశాఖ రెండురోజులలో దానిని ఖరారు చేస్తుందని కూడా ఆయన చెప్పారు.

ప్రయివేటు కర్మాగారాలు ఒడంబడికల ప్రకారం రైతులకు డబ్బు చెల్లించలేక పోతున్నందుకు అన్ని పక్షాల సభ్యులు విమర్శించారు. దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోనే యీ కర్మాగారాలు చిత్తం వచ్చినట్లు వ్యవహరించే దుస్థితి ఉన్నదని శ్రీ ఎం. నారాయణ రెడ్డి (కాం) విచారం వెలిబుచ్చారు. నిర్బంధంగా యీ జమాన్యంవారు ప్రభుత్వ నిర్ణయాలను అమలు పర్చే విధంగా చట్టం సవరణ ద్వారా అధికారాలను ప్రభుత్వం ఎందుకు పొందరాదని ఆయన ప్రశ్నించారు.

ఆర్థిక మంత్రి చట్టం సవరణ ఆవశ్యకతను గురించి ప్రకటించారు. ఈ సవరించిన శాసనం వచ్చే వరకు యీ యిబ్బంది కొనసాగుతూనేఉంటుందని, అలుసా ప్రభుత్వంమాత్రం పుచ్చేక్ష పహించక చిత్తశుద్ధితో పని చేస్తూనే ఉంటుందని ఆయన చెప్పారు. అయితే ప్రయివేటు చక్కెర యజమానులకు ప్రభుత్వం లొంగిపోతున్నదనే మాట మాత్రం నిజం కాదని ఆయన స్పష్టం చేశారు.

కాశ్మీర్‌పై లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: కాశ్మీర్ వ్యవహారం పై ప్రధాని నిన్నను చేసిన ప్రకటనపై వచ్చే సోమవారం లోక్‌సభలో చర్చ జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య నేడు సభలో ప్రకటించారు. ప్రభుత్వ ప్రతిపాదనపై ఈ చర్చ సాగుతుంది.

అమెరికా నిర్ణయం విచారకరం: లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై గల నిషేధాన్ని తొలగిస్తూ అమెరికా తీసుకొన్న నిర్ణయంపట్ల భారతదేశం తన తీవ్రమయిన ఆశాభంగం, ప్రాగాఢమయిన విచారాన్ని వ్యక్తంచేసింది.

విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్ సభలో ఒక ప్రకటన చేస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు.

ప్రభుత్వం తన బాధ్యతను పూర్తిగా గుర్తెరిగి వున్నదని, దురదృష్టకరమయిన అమెరికన్ నిర్ణయంవల్ల సంభవించగలవరిణామాలను ఎదుర్కోడానికి జాతికిగల సత్తా విషయంలో నిశ్చయంతో వున్నదని ఆయన అన్నారు.

అమెరికా ప్రభుత్వ నిర్ణయం తిరోగమన ధోరణితో వున్నదని, ఉపఖండంలో శాంతి పరిరక్షణకు ఇది దోహదించబోదని ఆయనఅన్నారు.

భారత్—అమెరికా సంయుక్త సంయుక్త సహకారంతో సాల్గొనడానికి తాము అమెరికా వెళ్ళ దీ లేదీ ఆయన ప్రస్తావించలేదు.

ఇరుగుపొరుగు దేశాలతో సహకార పూర్వకమయిన సంబంధాలు కలిగి వుండడమే తన లక్ష్యమని భారతదేశం పదే పదే చెప్పి వున్నదని, కాగా పాకిస్తాన్ ఎల్లప్పుడూ శత్రుత్వం, అనుమానం, దిగ్బంధంతో కూడిన తన విధానాలను కొనసాగించడానికి అనేకమయిన సాధనాలను చేస్తున్నదని ఈ విధానం వినాశకరమయినదిగా రుజువయినదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాను సమర్థించుకోడానికి అమెరికా ప్రభుత్వం ఏదు చెప్పినప్పటికీ, మూడు సందర్భాలలో భారత్‌పై దురాక్రమణకోసం యీవే ఆయుధాలు ఉపయోగించబడినాయని ఆయన అన్నారు.

—:o:—

రామగుండం ఎరువులఫ్యాక్టరీ '76 జులైనుండి పని ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25 :137 కోట్ల రూపాయలతో నిర్మితమయ్యే రామగుండం ఎరువుల కర్మాగారం నిర్ణీత కార్యక్రమం ప్రకారం 1976 జులైమాసంనుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుందని శాసన మండలిలో సరిక్రమల మంత్రి శ్రీ పెంచికల బసిరెడ్డి నేడు చెప్పారు.

కర్మాగారం స్థాపన తొంబై దశగూడా దాదాపుగా ముగింపునకు చేరిందని భవనాల నిర్మాణం పూర్తి కావచ్చినదని ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. రోశయ్య (కాం) ప్రశ్నకు ఉప ప్రశ్నలకు జవాబిస్తూ చెప్పారు.

90 శాతం విదేశీయంత్రాలు దిగుమతి అయినవనీ, 1287 మంది ఉపాధి అవకాశం వుందగా, 618 మంది అప్పుడే నియమించబడినారనీ, రోజుకు యీ పరిక్రమ 900 టన్నులు అమోనియా, 1500 టన్నులు యూరియా ఉత్పత్తి చేస్తుందనీ మంత్రి తెలియజేశారు.

శాసన మండలి మార్చి 17కు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాన్ని మండలి అధ్యక్షుడు శ్రీ నీలకంఠ వెంకటసుబ్బయ్య మార్చి 17వ తేదీకి వాయిదా వేశారు.

"ధరలు పెరిగినప్పుడల్లా యిలా గోల చెయ్యడమే ! మన మంత్రుల్ని చూసి బుద్ధి తెచ్చుకోండి వాళ్ళెప్పుడన్నా యిలా లడిగేరూ !"

హైకోర్టుకు కొత్త న్యాయమూర్తులు

హైదరాబాదు, ఫిబ్రవరి 25 : అడ్వకేటు శ్రీ ఎ. గంగాధరరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జయచంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడుతున్నట్లు తెలుస్తున్నది.

విద్యుత్ రైలు మార్గాలకై ప్రత్యేక నిధులు: కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : విజయవాడ—మద్రాసు, వాల్తేరు—కిరండల్ రైలు మార్గాల విద్యుదీకరణకు ప్రత్యేక నిధులకోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, వారి సహకారం వచ్చే లోపల 75—76 బడ్జెట్‌లో పదిలక్షల రూపాయల స్వల్ప మొత్తం కేటాయించామని విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ రాజారావు నేడు రాష్ట్ర శాసన సభలో రు. 42,37,20,000 మేరకు విద్యుత్పత్తి శాఖ సవరణలను ప్రవేశపెడుతూ తెలిపారు.

ఇప్పటికే బల విద్యుత్ ఏతకానికి సంబంధించి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో మునిగిపోయే ప్రాంతాలను సరించి తెలుసుకోవడానికి తీరప్రాంతపు సర్వేపనిని త్వరగతి పరిశీలనలు జరుగుతున్నాయనీ, దిగువ గోదావరి బహుద్దేశ్య పథకం నిర్మాణంలో దత్తాపు నిమిత్తం ప్రతిపాదిత బడ్జెట్‌లో 15 లక్షల రూపాయలు, ఈ బడ్జెట్‌లో పదిలక్షల రూపాయలు కేటాయించబడ్డాయని మంత్రి చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రతిపాదిత విద్యుత్ 11 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈ ఏడాది 12 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయని, 75 జూన్‌నాటికి పవర్ అప్రోచ్ త్రవ్వకం పనిని, సెప్టెంబర్‌నాటికి సొరంగం పనిని పూర్తిచేయడం ప్రధాన లక్ష్యాలని ఆయన తెలిపారు. బలిమెలలో ఆంధ్రప్రదేశ్ పవర్ అథారిటీ నిర్మాణం సంబంధంలో ఈ ఏడాది 25 లక్షల రూపాయలు కేటాయించగా, గ్రీండలి సంవత్సరం 40 లక్షల రూపాయలు, ఆ ముందటేడు 97 లక్షల 20 వేల రూపాయలు కేటాయించబడ్డాయని మంత్రి వివరించారు.

విజయవాడ థెర్మల్ సభకం అమలుకు 7690 లక్షల రూపాయలు అంచనాకాగా, 73—74 లో 230 లక్షల 60 వేల రూపాయలు, 74—75 లో 260 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందనీ, తిరిగి ఆయనే అప్పగించాలనే సూచనను కూడా ప్రభుత్వం ఈ సందర్భంలో దృష్టిలో వుంచుకుంటుందనీ ఒక వెయ్ రోజులలో ఈ శాఖలలో మార్పులు వస్తాయనీ శ్రీ ఎమ్. శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్) ప్రధాన ప్రశ్నకు జవాబుగా శ్రీ రాజారావు, తెలియ చేశారు.

పైదుకాన ప్రముఖుల డైరెక్టర్ ఆ పదవికి సమర్థుడు కాదనీ, మూడు నేల పరుపు పైన్లు ఆయన కార్యాలయంలో పేరులు వేయబడనీ, అలాగుల వెంటనే లుక్కడిపుంచి తొలగించి అనడంలో డాక్టర్‌రామచంద్రారావు తిరిగి నియమించడం జరుగుతుందని శ్రీ ఎ. శ్రీనివాసులు (సి. డి), శ్రీ సయ్యదహమద్ (పబ్లిక్) ప్రభృతులు వాదించారు. పైన్లు కదలడం లేదనే మాటకు మంత్రి అంగీకరించలేదు. ఇలా ఆరోపణలు వచ్చినప్పుడు తాము విచారించామనీ, వాటిలో ఆధారం లేదని తేలిందనిఆయన చెప్పారు. అయితే తమకు ఎవరెవట్లనాగానీ పక్షపాతం ఉన్నదనే మాట సరిగాదనీ ఆయన చెప్పారు.

మారుతీ సంస్థకు 1 కోటి 84 లక్షల పెట్టుబడి ధనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: 1974 నెవెంబరు 28 వ తేదీన మారుతి సంస్థ పెట్టుబడి వాటా రూపం 18460700 రూపాయలని కేంద్ర న్యాయశాఖ కంపెనీ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దేవ్రతదాదూనాయక్ ఇక్కడ పూర్వంగా తెలిపారు.

శ్రీ జ్యోతిర్మయిబాసు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ మారుతి సంస్థలో ఉత్తరప్రదేశ్ ట్రేడింగ్ కంపెనీ 2.2 శాతం వాటాలు, ధర్మాంగ్ మార్కెటింగ్ కంపెనీకి 1.6 శాతం వాటాలు, పవర్ ట్రేడింగ్ కంపెనీ 1.1 శాతం వాటాలు, ఎంపాయ్ మార్కెటింగ్ కంపెనీ 0.5 శాతం వాటాలు వున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సంస్థలకు పెందిన నలుగురు డైరెక్టర్లు మారుతి సంస్థ డైరెక్టర్లు బోర్డులో వున్నట్లు మంత్రి తెలిపారు.

వైద్య సిబ్బంది బదిలీలు మంత్రిచే పర్యవేక్షణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 25 : వైద్య శాఖలో ఉద్యోగుల బదిలీల కోసం ల

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మాఘ శు. పూర్ణిమ:

1975 వ సం. ఫిబ్రవరి 26 బుధవారం బుధ: శు. పూర్ణిమ: ఉ. 6.44, ఉ. పాడ్యమి: రా. 2.49, — మఘ: ఉ. 6.48, పుబ్బ రా. 3.59, వర్జ్యం: వ. 1.45 మొదలు 3.08 వరకు.

1975 వ సం. ఫిబ్రవరి 27 గురువారం గురు: బ. విదియ: రా. 11.07, ఉత్తర: రా. 12.44, వర్జ్యం: ఉ. 9.58 మొదలు 11.22 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవళ యప్రియము తన మనంబునకగు దా
పరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మాఘ శు. పూర్ణిమ
బుధవారం

షేక్ అబ్దుల్లాకు తిరిగి అధికారం

—:o:—

ఇరవై ఒక్క సంవత్సరాలపాటు ప్రవాసంలో ఉన్నట్లుగా జాతీయ స్రవంతిలో కలియక దూరంగా ఉండిపోయిన శ్రీ షేక్ అబ్దుల్లా ఈనాడు తిరిగి జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవిని చేపట్ట గలగడం విచిత్రంగా కనిపించవచ్చు. ఆనాడు అబ్దుల్లా పదవీచ్యుతికి దారితీసిన పరిస్థితులు గుర్తున్న కొందరికి, తిరిగి ఆయన అధికారం లోకి రావడం ఆందోళన కలిగిం చేదీ వచ్చు. కాని భారత ప్రభు త్వంతో కుదిరిన ఒప్పందం క్రింద, రాజ్యాంగ పరిధికి లోబడే అధికారం స్వీకరిస్తున్నారు గనుక, అబ్దుల్లా గురించి గాని, భారత కాశ్మీర్ భావి సంబంధాలను గురించిగాని అను మానపడవలసిన అవసరంలేదు.

భారత ప్రధానికి అబ్దుల్లాకు కుదిరిన ఒప్పందంలో జమ్మూ కాశ్మీర్ — భారత సంబంధాలలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టంగా పేర్కొనబడింది. షేక్ అబ్దుల్లా వెనుకటి అభిప్రాయాలు ఎటువంటివైనప్పటికీ ఇప్పుడు ఆయన భారత సమాఖ్యలో జమ్మూ కాశ్మీర్ విలీనం తిరుగులేనిదని అంగీకరిస్తున్నారు. భారత అంతర్భాగంగా కొనసాగడం తమ రాష్ట్రానికి శ్రేయస్కరమని గ్రహించ గలిగారు. భారత ప్రధానికి వ్రాసిన లేఖలో జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తు భారత సమాఖ్యతో ముడిపడి ఉన్నదని పజాస్వామ్యం, లౌకిక రాజ్య వ్యవస్థ, సామ్యవాదం ఈ ఆదర్శాల కోసం పాటుపడే వారిలో ఒకరుగా జమ్మూ కాశ్మీర్ భారత సంబంధా లను పటిష్టం చేసే కృషిలో సహకరించడానికి తాను ముందుకు వస్తున్నానని అబ్దుల్లా పేర్కొ న్నారు. అంతేగాక దేశం ప్రస్తుతం ఉన్న క్లిష్ట పరిస్థితులలో ఈ ఆద ర్శాలను కాంక్షిస్తున్న తాను ప్రధాన మంత్రి నాయకత్వాన్ని మనస్పూ ర్తిగా బలపరుస్తున్నానని స్పష్టం చేశారు. ఇది అబ్దుల్లా వైఖరిలో మార్పు సూచిస్తున్నది. కనుక భారత—జమ్మూ కాశ్మీర్ సంబం ధాలు అబ్దుల్లామూలంగా బలహీన పడగల అవకాశం లేదనుకొనడంలో తప్పులేదు. అదీగాక ఇప్పుడు కుది రిన ఒప్పందంలో జమ్మూ కాశ్మీర్‌పై భారత సార్వభౌమాధి కారాన్ని కాదన్నా, లేక వేర్పాటు ధోరణులు తలఎత్తినా, నాటినిలబడిన గల శాసనాధికారం పార్లమెంటుకు ఉంటూనే ఉంటుందని స్పష్టం చేయబడింది గనుక కాశ్మీర్ ప్రతి పత్తికి ఎవరు ఎటువంటి విఘాతం తలపెట్టినా సహించడం జరగదని అనుకోవచ్చు. పోతే కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి సంబంధించి 370 అధి కరణం శాశ్వతంగా కొనసాగడంవల్ల, దాని ప్రభావం మిగతా రాష్ట్రా లపై ఉండవచ్చునన్న విమర్శ ఉంది. కాని చారిత్రిక పరిణామా లనుబట్టి, ప్రస్తుత పరిస్థితినిబట్టి చూస్తే కాశ్మీర్‌కు మిగతారాష్ట్రాల కన్నా కొంత ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అంగీకరించకతప్పదు. అయినా కేంద్ర శాసనాల అమలుకు అభ్యంతరం లేకుండా కాశ్మీర్ పరి స్థితులు మారేవరకూ, 370 అధి కరణాన్ని కొనసాగించడంవల్ల వచ్చే ఇబ్బంది ఏమీ ఉండదు.

ఏమైనా పరస్పర విశ్వాసం అన్నది ముఖ్యం. అబ్దుల్లా వంటి అగ్ర శ్రేణి నాయకుడు, తన ధోర ణిని పూర్తిగా మార్చుకొని కోర్కె లన్నింటిని దిగమింగి భారత్‌తో అన్ని విధాలా సహకరించడానికి ముందుకు వచ్చారంటే సామాన్య మైన విషయంగా ఎంచరాదు. జమ్మూ కాశ్మీర్‌లోని మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, భారత దేశంతో సంబంధాల పటిష్టతకు తాను గట్టిగా కృషి చేస్తానని చెబు తున్నారు గనుక ఆయన మాటల యందు విశ్వాసం ఉంచి అందుకు తగిన అవకాశం ఇవ్వడంలో తప్పు లేదు. భారత ప్రభుత్వం చేసినదిఅదే. అబ్దుల్లాలో పరివర్తన సాధించ గలిగిన కేంద్ర ప్రభుత్వ చాకచక్యం, ఆయనను నాయకుడుగా ఎన్నుకో గలిగిన కాశ్మీర్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఔదార్యం, అన్నింటిని మించి ముఖ్యమంత్రి శ్రీ ఖాసిం త్యాగశీలత ప్రశంసనీయం.

సమస్యల పరిష్కారంలో ప్రధానికి తోడ్పాటు: షేక్ అబ్దుల్లా

జమ్మూ, ఫిబ్రవరి 25 : జమ్మూ, కాశ్మీర్ కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకత్వాన్ని స్వీకరించడానికి షేక్ అబ్దుల్లా నిన్న అంగీ కరించారు.

నిన్న యిక్కడ కాంగ్రెసు శాసన సభాపార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 85 మంది సభ్యులు హాజరైనారు. ఒక సభ్యుడు గైరు హాజరైనారు.

ఈ సమావేశం షేక్ అబ్దుల్లా నాయ కత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

అబ్దుల్లా పేరును మాజీ ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ ఖాసిమ్ ప్రతిపాదించగా, మాజీ ఆర్థిక మంత్రి జి. ఎమ్. భోద్రా బలపరచారు. ఎన్నిక జరిగిన తర్వాత మీర్ ఖాసిమ్ షేక్ అబ్దుల్లాను అహ్వానించి నాయకత్వాన్ని స్వీక రించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అబ్దుల్లా ఇందుకు ఆమోదించారు.

అబ్దుల్లా ప్రకటన

తనపై సంపూర్ణమైన విశ్వాసం వుంచి నందువల్ల రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు సేవ చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయగలనని షేక్ అబ్దుల్లా ప్రకటించారు.

కాశ్మీర్ ఒప్పందాన్ని పార్లమెంటులో ప్రధాన మంత్రి ప్రకటించిన కొద్దిసేపటికి జమ్మూలో షేక్ అబ్దుల్లా ఒక ప్రకటన చేస్తూ పై విధంగా తెలియజేశారు.

మనుగడకైన అవగాహనకు రావడానికి రాజ్యాంగ బద్ధమైన, చట్టబద్ధమైన నమీర్పాటు అవసరమైనదని, అంతే తప్ప అధికారంచేపట్ట డంతగ లక్ష్యంకాదనిఅబ్దుల్లా పేర్కొ న్నారు.

మారిన పరిస్థితులలో, ఇటీవల జరిగిన సంతోషదాయకమైన పరిణామాలవల్ల స్లేటు స్లేట్ ప్రంట్ నిర్వహించవలసిన పాత్ర సమసిపోయిందని కూడా ఆయన అన్నారు.

జమ్మూ, కాశ్మీర్‌కు ముఖ్యమంత్రిగానే ఈయనసేదుపడని ప్రమాణస్వీకారంచేస్తారు.

రాష్ట్రంలోని అన్ని పార్టీలను ప్రజా స్వామ్య, లౌకిక శక్తులను కూడ గట్టడానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ క్లిష్ట సమ యంలో దేశంలోని అభివృద్ధి నిరోధకశక్తు లకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య, సోషలిస్టు శక్తులను సమీకరించడానికి, సమస్యల పరిష్కా రంలో ప్రధాన మంత్రి చేస్తున్నకృషికి తోడ్పడగలనని అబ్దుల్లా చెప్పారు.

ఒప్పందం వివరాలు ప్రధాని ప్రకటన

భారత సుప్రీంకోర్టు అధికారాలను జమ్మూ కాశ్మీర్‌కు వర్తింపజేయరాదన్న ప్రతిపాదనను కేంద్రం ఆమోదించలేదని అబ్దుల్లాతో కుది రిన ఒప్పందం వివరాలను లోక్‌సభలో వెల్ల డిస్తూ ప్రధానమంత్రిచెప్పారు.రిట్‌లు,అప్పీళ్లు తదితర వ్యవహారాలలోఆ రాష్ట్రంలో సుప్రీం కోర్టుకు ఒరిజినల్—అప్పీలేట్ అధికారాలు కొనసాగడం అతిముఖ్యమని కేంద్రం భావించి నట్టు ప్రధాని వెల్లడించారు. అయితే ఒక మినహాయింపును జమ్మూ కాశ్మీర్‌కుయిచ్చారు. అది రాజ్యాంగంలోని 132(2)మూ క్షంకింద హైకోర్టు నిరాకరించిన సర్టిఫికేట్‌కు స్పెషల్ అనుమతి కింద సుప్రీంకోర్టు యిచ్చే అవ కాశాన్ని జమ్మూ—కాశ్మీర్‌కు మినహాయించడానికి సమ్మతించారు. ఇది కూడా ఒక ప్రతిపాదన రూపంలో రాష్ట్రంనుంచి వచ్చినప్పుడు మాత్రమే కేంద్రం తగినచర్యతీసుకుంటుంది.

గవర్నరు—ముఖ్యమంత్రి పేర్లు ఎలా పుండాలనే విషయంలో ఇంకా పరిష్కారం కుదరలేదని ప్రధాని చెప్పారు. అయితే ముఖ్య మంత్రికి సంబంధించినంతవరకు "వజీర్——ఇ—అజామ్" అని పిలవడానికి ఆ రాష్ట్ర శాసనసభ తన రాజ్యాంగాన్ని సవరించుకున్న ప్పుడు కేంద్రానికి అభ్యంతరం వుండక పోవ వచ్చుననే ఆలోచన ధోరణిని ప్రధాని సూచిం చారు. ఇది జరిగేవరకు ఇప్పుడు అమలులో వున్న ముఖ్యమంత్రి అనే పదం అమలులో వుంటుంది. పోతే గవర్నరు పదంలో మార్పును గురించి ప్రధాని ప్రకటనలో ప్రస్తావనలేదు కనుక ఆ పదమే కొనసాగగలదని భావించడానికి అవకాశం కలిగింది.

1953 కు పూర్వం వున్న కేంద్రానికి రాష్ట్రానికి మధ్య రాజ్యాంగ రీత్యా సంబంధాలు పునరుద్ధరించాలని షేక్ అబ్దుల్లా చేసిన సూచ నను కేంద్రం అంగీకరించలేకపోయిందని కూడా ప్రధాని వెల్లడించారు.

రాష్ట్ర రాజ్యాంగానికి పౌరస్వత్వహక్కుల అనుబంధం, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కేంద్రఎన్నికలసంఘం అజ్మాయిషీ తొలగించడం రాష్ట్రపతి పాలన విధించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందడానికి అనువుగా రాజ్యాంగంలోని 356 వ సూత్రం సవరణకు వచ్చిన సూచనలను ఆమోదించ డానికి వీలులేకపోయిందని కూడా ప్రధాని వెల్లడించారు. ఈ అంశాలపై శ్రీ షేక్ అబ్దుల్లా గట్టి అభిప్రాయాలను కలిగివున్నా, చివరకు జరిగిన నిర్ణయాలతో ఆయన ఏకీ భవించడాన్ని ప్రధాని ప్రశంసించారు.

శ్రీ షేక్ అబ్దుల్లాతో కుదిరిన ఒప్పందం తాను, శ్రీ ఎస్షేతోను ఆయన రాజకీయ సూచరులతోను సహకారానికి అనుసరించిన వైఖరితోను—అది రాష్ట్రం—దేశం శ్రేయ స్సుకు సంబంధించినది కనుక—జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని ప్రధాన మంత్రి పార్లమెంటుకు చెప్పారు.

ఈ ఒప్పందం సందర్భంలో జరిగిన లేఖలలో శ్రీ షేక్ అబ్దుల్లా జమ్ము—కాశ్మీర్ భవిష్యత్తు భారత్‌తో ముడిపడి వుందని స్పష్టంగా అంగీకరించిన అంశాన్ని సభ్యులు గుర్తించాలని కూడా ప్రధాని కోరారు. రాష్ట్రానికి కేంద్రా నికి సంబంధాలు మరింతగా భద్రపడడంలో ఆయనకృషిచేయగలరనేవిశ్వాసాన్నివ్యక్తంచేశారు.

నిజామాబాద్ జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపై చర్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : నిజామా బాదు జిల్లాకు సంబంధించిన 95 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను ఉద్యోగంనుండి తొలగిం చిన విషయంలో హైహాండెడ్‌గా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరుతెచ్చిన జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపిటి కటిన చర్య తీసుకోవడానికి ఏర్పాటు జరుగుతోందని పంచాయితీరాజ్‌శాఖమంత్రి శ్రీ లకలాపు లక్ష్మణదాసు నిన్న శాసన సభలో చెప్పారు.

సర్వశ్రీ ఎ. శ్రీరాములు, ఎస్. శ్రీనివాసులు రెడ్డి, సి. వి. కె. రావు, ఎస్. వెంకటరత్నం యిచ్చిన ఒక సావధాన తీర్మానం నోటీసుపై ఇంకా ఇలా తెలియజేశారు:

నిజామాబాద్ జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 96 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను రిట్రెంచ్ చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి తేబడింది. ఆ ఇన్‌స్పెక్టరులకు రిట్రెంచి మెంటు ఉత్తర్వులు జారీ చేయడంతో పంచాయితీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీరు జారీ చేసిన ఆదేశాలను ఆయన అనుసరించలేదు. నిబంధనల ప్రకారం ఇవ్వవలసిన నోటీసు కూడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వర్క్‌చార్జిడు ఉద్యోగులకు యివ్వలేదు.ఆ ఉద్యోగులు హైకో ర్టులో రిట్ పిటిషన్‌లు దాఖలు చేయడం రిట్రెంచిమెంటు ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేయడం జరిగింది. దరిమిలా ఎగ్జి క్యూటివ్ ఇంజనీరు 76 మంది వర్క్ చార్జిడు ఉద్యోగులను కొత్తగా రెగులేషను నోటీసులు జనవరి 25 న జారీచేశారు. ఈ నోటీసుల గడువు ఫిబ్రవరి 28 న ముగు స్తుంది.

1974 మే నుండి 1975 జనవరివరకు వర్క్‌ఇన్‌స్పెక్టర్లు అందరికి వెంటనే జీతాలు చెల్లించే ఏర్పాటు చేయవలసిందిగా ఇంటు కచే ఖర్చు జిల్లా పరిషత్ నిధులనుండి భరించ వలసిందిగా ప్రభుత్వం నిజామాబాద్ జిల్లా పరిషత్‌కు ఆదేశాలు జారీచేసింది.

ఆ ఉద్యోగులకు జారీచేయబడిన రిట్రెంచిమెను నోటీసులు కూడా ఉపసంహరించుకోబడు తాయి.

పంచాయితీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీరుతో సంప్రతించి ఈ విషయమంతటిని జిల్లా పరిషత్ పరిశీలిస్తుంది. జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటి ఇంజనీర్‌పై అవసరమైన చర్య తీసుకుం టారు.

రఘురామయ్య మృతి : ముఖ్యమంత్రి సంతాపం

విజయవాడ, ఫిబ్రవరి 25 : ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ కల్యాణం రఘు రామయ్య మృతి పట్ల రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు గాఢ సంతా పం తెలియజేశారు.

శ్రీ రఘురామయ్య ఈలపాట వినినవారు లేరని, రంగస్థల నటునిగానే గాక, వందకు పైగా చలనచిత్రాలలో నటించిన గొప్ప నటులని ఈ తెలుగు సాంస్కృతిక సంపత్తి రంలో ఆయన మరణించడం రాష్ట్రానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి తమ సంతాప ప్రకటనలో శ్రీ రఘురామయ్య గొప్ప నటులని, ఈయన ఈలపాటను శ్రీ జవహర్లాల్ నెహ్రూ విని ముగ్ధుడై, "మీరు పిల్లనగ్రోవి లేని కృష్ణుడు" అని అభినం దించారని, ఇంతటిగొప్ప కళాకారుని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ నిరుపేద అయినదని అన్నారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు శ్రీ రఘురామయ్య మృతి పట్ల గాఢ సంతాపం తెల్పుతూ ఒక ప్రక టన చేశారు.

నాటక రంగాభివృద్ధికి చేసిన ఘనతర మైన సేవను భారతప్రభుత్వం గుర్తించి శ్రీ రఘురామయ్యకు 'పద్మశ్రీ' బిరుదు ప్రదానం చేసినదని కాని ఇంతలోనే ఆయన మృత్యువాతబడటం వల్ల ఆంధ్ర నాటక రంగానికి తీరని నష్టం వాటిల్లినదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సంగీత నాటక అకాడెమీ జోహార్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : కళ్యాణం రఘురామయ్య మృతితో ఆంధ్రప్రదేశ్ ఒక ప్రముఖ రంగస్థల నటుని కోల్పోయినదని ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడెమీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. రఘురామయ్య ప్రతిభకు అకాడెమీ జోహార్లర్పిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేసింది. ఎనిమిదేండు ప్రాంతంలోనే రంగస్థలంలో ప్రవేశించిన శ్రీ రఘురామయ్య 65 సంవత్స రాలకాలంలో వేలాది నాటకాలలో నటించారు. 100 కి పైగా చిత్రాలలో కూడా నటిం చారు. ఆయన ఈలపాట జగత్ ప్రసిద్ధం. ఆయన కళాసేవకు గుర్తింపుగా కేంద్ర సంగీత నాటకఅకాడెమి 1974 లోఅవార్డుయిచ్చింది. 1975 లో భారత ప్రభుత్వం "పద్మశ్రీ" బిరుదు ప్రదానం చేసింది.

ఎన్నికల సంస్కరణలపై త్వరలో ప్రతిపక్ష నాయకులతో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : ఎన్నికలచట్టా లలో సంస్కరణలు చేయవలసిన అవసరాన్ని గురించి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సాధ్యమయినంత త్వరలో చర్చించటం జరుగ గలదని న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాల సహాయమంత్రి డాక్టర్ సరోజినీ మహిషి నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వానికి ఎట్టి అర మరికలూ లేవుఅని ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి చెప్పారు.

రాజకీయ పార్టీలు తమ అభ్యర్థికోసమై పెట్టే ఖర్చును ప్రకటించానే విషయంలో దీనికి సంబంధించిన బిల్లును పరిశీలిస్తున్న సంయుక్త సంఘమే, ఆనిధంగా చేయటం ఆచరణ సాధ్యం కానదే విషయాన్ని గ్రహించినట్లు వెల్లడిం చింది.

ఎన్నికల వ్యయాన్ని పన్నుమదింపు నిమిత్తం ఆదాయం లెక్కలో తీసివేయదగిన వ్యయంగా పరిగణించబడటానికి అనుమతించవద్దని న్యాయ శాఖ మంత్రిత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖను సూచించినదా?అని శ్రీ ఎస్.కె.పి.సాళ్వే(కాం), ప్రశ్నించి, ఆ విధంగా అనుమతించకుండా వుండేపక్షంలో గుప్తధనం చెలామణీని ప్రోత్స హించడంలేదా? అని కూడా అడిగారు.

అటువంటి సలహా ఏమయినా ఇవ్వటం జరి గినదేమో తాము తెలుసుకోగలమని మంత్రి జవాబిచ్చారు.

ప్రజలకు చెల్లించవలసిన బుణాలు: ఆర్థిక మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : ప్రభు త్వం 1763 కోట్ల రూపాయలు ప్రజా బుణాలను చెల్లించవలసి ఉందనుకొనడం పొరపాటనీ, ఈ విషయంలో పరిస్థితిని 1971—72తో పోల్చి చూస్తే ఈనాడు మెరుగుగా ఉన్నదనీ, బుణాలు తీర్చడం ఎలా అనే విషయంలో ఆందోళన అవసరమనీ ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న శాసన సభలో బడ్జెట్‌పై జరు రోజుల చర్చకు సమాధానమిస్తూ తెలిపారు.

"ధరలు పెరగకుండా పుండేట్లు చూడ డానికి ప్రయత్నంచేస్తాము. ఏవిధంగా అనేది ఆలోచించవలసి వుంటుంది. ధరల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మనం మెరుగు గానేవున్నామని ముఖ్యమంత్రిచెప్పింది వాస్తవం" అని ఆయన చెప్పారు.

ఆర్థిక మంత్రి సమాధానానికి ముందు శ్రీ పి. జనార్దనరెడ్డి చర్చలో పాల్గొంటూ, ఇది రైతుకు సేవచేసే ప్రభుత్వం కాదని రైతులను ఏక్కుతినే ప్రభుత్వమనీ విమ ర్శించారు. రైతులమీద వెనాల్టీలు వెయ్యాల దన్నారు.

శ్రీ సయ్యద్ హుసేన్ మాట్లాడుతూ, అవి నీతి చాలా పెరిగిపోయిందని, పోలీసులో ఎక్కువ అవుతోందనీ, దీనిని అరికట్టకపోతే పరిస్థితిని అదుపు చేయడం సాధ్యంకాదని అన్నారు. ఉర్దూను ప్రోత్సహించాలన్నారు. భూకమతాల గరిష్ట పరిమితి చట్టం అల్ప సంఖ్యాక వర్గాలవారిని దెబ్బతీస్తుందన్నారు.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి పరిపాలనా సంస్కర ణలు ప్రజలకు ఎక్కువ లాభం కలిగించే విధంగా పుండేట్లు చూడాలన్నారు. వ్యవసాయ రంగా నికి ప్రాధాన్యం యిచ్చినట్లు కనిపించడంతో దంటూ, సీడ్స్ కార్పొరేషన్‌ను వెంటనేగట్టిగా పనిచేసేట్లుచేసి రైతులకు చౌకగా మేలురకం విత్తనాలు సరఫరా చేయాలన్నారు.

శ్రీ మహమ్మద్ రజబలీ చర్చను ముగిస్తూ, బడ్జెట్ సోషలిస్టు భావాలకు చాలాదూరంగా పున్నట్లు పున్నదన్నారు. హరిజనుల ఉద్ధరణకు చేసే నామమాత్రపు కేటాయింపులు కూడా సద్వినియోగం కావడంలేదని, వాగ్దానాలను నెరవేర్చడానికి కేటాయింపులు చాలవని పాస్వా త్మకంగా వున్నాయని విమర్శించారు. ఆహార ధాన్యాలటోకు వ్యాపారాన్ని ప్రభుత్వం తీసు కుంటే ఆహార సమస్య పరిష్కారమవుతుం దన్నారు. భూసంస్కరణలలో తీసుకుంటున్న చర్యలు లోపభూయిష్టంగా వున్నాయని, ఖమ్మం జిల్లాలో 70 గ్రామాలకు సాగర్ ఎడమకాల్వనీళ్లు రాకుండా పోయాయన్నారు. పోలీసుల దవుర్జన్యాలుకొంచెం తగ్గించాలన్నారు.

భారత్ భయపడవలసిన పనిలేదు : భుట్టో ప్రకటన

లర్కానా (పాకిస్తాన్), ఫిబ్రవరి 25: పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై నిషే ధాన్ని తొలగిస్తూ అమెరికా తీసుకున్న చర్య వల్ల భారతదేశం భయపడనవసరం లేదని పాకిస్తాన్ ప్రధాని శ్రీ జుల్. ఎ. భుట్టో గత రాత్రి చెప్పారు.

శ్రీ భుట్టో తన స్వస్థలమయిన లర్కానా నుంచి ఒక ప్రకటన చేస్తూ 1965 లో కాశ్మీర్ సమస్యపై భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణ సంభవించినప్పుడు భారత్, పాకిస్తాన్‌లకు ఆయుధాల సరఫరాపై విధిం చిన నిషేధాన్ని అమెరికా ప్రభుత్వం యిపుడు తొలగించినదని, ఇదేంతో హార్దాయకమని అన్నారు.

నిషేధాన్ని తొలగించడం అసాధారణమయిన విషయం కాదని ఆయన అన్నారు. ఆత్మ రక్షణ కోసం అమెరికానుంచి ఆయుధాలను కొనుగోలు చేసే హక్కు నిరాకరించబడిన ఒక మిత్రదేశం (అమెరికాకు మిత్రదేశం) విషయంలో జరిగిన లోపాన్ని ఈ విధంగా నివారించాలని ఆయన చెప్పారు.

కాని అమెరికా నిర్ణయానికి భారతదేశంలో నింత వ్యాఖ్యానం చేయడం తాను గమ నించానని నిజానికి ఈ పరిణామాన్ని చూసి భారత్ భయపడవలసిన అవసరం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

1972 జూలైలో కుదిరిన ఒప్పందం ప్రకారం భారత్‌తో మామూలు సంబంధా లను నెలకొల్పుకొనే కృషిని కొనసాగించాలని పాకిస్తాన్ కృతనిశ్చయంతో వున్నదని రాగా, భారత సాయుధ దళాల పరిమాణంలో పాకిస్తాన్ సాయుధ దళాల కన్నా పెద్దవని, భారత్ సొంతంగా అణ్వస్త్ర ఉత్పత్తి స్తోను తును సంపాదించుకోవడమే కాకుండా కొన్ని విదేశాల నుంచి చెప్పుకోదగినంతగా ఆయుధా లను తెచ్చుకొంటున్నదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : రైల్వేల్లో రవాణాకి తీసుకోబడిన వస్తువులు, రైల్వే ఆస్తుల చోరికి సంబంధించి దాదాపు 2378 మందిపై కేసులు పెట్టబడినవని నేడు లోక్ సభలో తెలియజేయబడింది.

స్వరణ్ సింగ్‌తో సోవియెట్ రక్షణమంత్రి గ్రెచ్కో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : సోవియెట్ రక్షణమంత్రి మార్షల్ (గ్రెచ్కో, భారత రక్షణమంత్రి శ్రీ స్వరన్‌సింగ్‌ను కలుసుకుని 40 నిముషాలసేపు సంభాషణలు జరిపారు.

ఈ సమావేశం రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగింది.

ఏరి సంభాషణలు ప్రాథమిక స్వభావం కలిగినవని వచ్చే రెండురోజులలో మరికొన్ని సార్లు వీరిద్దరు కలుసుకుని వివరమైన చర్చలు జరుపుతారని అధికారవర్గాలవారు చెప్పారు.

అవసర సమయాలలో ఆదుకుంటున్న రష్యా, భారత్ పట్ల మైత్రిభావంతో వున్న దని (గ్రెచ్కో రాక ఫలితంగా ఉభయదేశాల నుధ్య మైత్రి మరింత పటిష్టం కాగల దని పరిశీలకులు అన్నారు.

నిన్నటి సమావేశంలో (గ్రెచ్కోతోపాటు సోవియెట్ నౌకా, విమాన దళాల ప్రధానాధి కారులు, ఇతర ఉన్నతాధికారులు, ఢిల్లీలోని సోవియెట్ రాయబారి వి. ఎస్. మార్టోజెవ్‌లు పాల్గొన్నారు.

భారత్, తరవున స్వరన్‌సింగ్‌తోపాటు త్రివిధ బలాల ప్రధానాధికారులు, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ గోవింద నారాయన్, మాస్కో లోని భారత రాయబారి శ్రీ డి. పి. ధార్‌లు పాల్గొన్నారు.

భారత్, రష్యాల మధ్య గల స్నేహ, సహ కారాలు మరింత అభివృద్ధి కావాలని సోవి యెట్ ప్రతినిధివర్గం రాక ఫలితంగా ఈ స్నేహం మరింత పటిష్టమైనదని మార్షల్ (గ్రెచ్కో, స్వరన్ సింగ్‌లు అన్నారు.

ప్రభుత్వం భూ సంస్కరణలు అమలు చేయడం కల్ల. శ్రీ నాగిరెడ్డి విమర్శ

రాజమండ్రి, ఫిబ్రవరి 25 : భూసంస్క రణలు ప్రభుత్వం అమలుపరచడం సాధ్యమయే పని కాదని విప్లవ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి యిక్కడ పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోను ప్రభుత్వం భూములు లేని బీదలకు, వ్యవసాయ కూలీలకు భూములు పంచిపెట్టలేదన్నారు. కరణాలు, మున్సబులు, తహసీల్దారులు ప్రభుత్వ ప్రతి నిధులు భూములు పంచిపెడతారని ఆశించడం భ్రమ అని అన్నారు.

పొలాలలో పనిచేసే వ్యవసాయ కూలీలు, భూములు లేనివారు భూములను పంచగల రన్నారు. ప్రభుత్వం ఏదియినా మిగులు భూమిని చూపితే అది లోగడనే పెద్ద భూస్వాముల మధ్య పంపిణీ జరిగిం దన్నారు.

బ్యాంకులను జాతీయం చేసినందుకు ఇందిరాగాంధిని ప్రశంసిస్తున్న కమ్యూనిస్టు లను, మార్క్సిస్టులను ఆయన విమర్శించారు. విప్లవ కమ్యూనిస్టులు తమలో విభేదాలు నిమ్మరించి కృషి చేయాలన్నారు.

ఆనిధికి వ్యతిరేకంగా ఎలా ఉద్యమం సాగి స్తారో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విప్ల వ్యంగా వివరించాలన్నారు. పార్వతీపురం కుట్ర కేసులో గట్టి డిఫెన్సు పెట్టడంలో సహకరించవలసిందిగా కోరారు.

శ్రీ యు. గురుమూర్తి అధ్యక్షత వహిం చారు. శ్రీ డి. దక్షిణామూర్తి, శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. (స్వ. వి.)

—:o:—

శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తి శాస్త్రికి 'దైవజ్ఞ చింతామణి' బిరుదు ప్రదానం

